# ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు



- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్

2

తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, డిసెంబర్ 04, 2025 | సంపుటి-1 సంచిక-351 పేజీలు- 11
The Largest Readers Local Digital Daily








# త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు

## ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోనే 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. త్వరలోనే మరో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల్లో మొత్తం లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. 'ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు' లో భాగంగా సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి పలు అభివృద్ధి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.హుస్నాబాద్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గత పదేళ్ల కాలంలో నిర్లక్ష్యానికి గురైన గౌరెల్లి రిజర్వాయర్ పనులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు.

ఉమ్మడి మెదక్ బ్యూరో, (సిరి న్యూస్)



- గత పాలకులకు సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలు తప్ప మిగితావి కనిపించలేదు
- పనిచేసే సర్పంచ్ ఉంటేనే పల్లెలు అభివృద్ధి చెందుతాయి
- కిరికిరి సర్పంచ్ గెలిస్తే ఐదేండ్లు వృధా అవుతుంది
- మద్యానికి లొంగి కాళ్లలో కట్టెలు పెట్టేవారిని ఎన్నుకుంటే నిధులు రావు
- పాలిటిక్స్ ను పక్కనపెట్టి ఏకగ్రీవాలు చేసుకోండి
- హుస్నాబాద్ సభ లో సీఎం రేవంత్ రెడ్డి

3



- నూతన ఆవిష్కరణల దిశగా ముందుకు
- భావి భారత శాస్త్రవేత్తలకు బాసటగా
- నేటి నుంచి మెదక్ (గోల్ బంగ్లా ) లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్
- 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అవకాశం
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా శాఖ అధికారులు



6

# ఇన్ స్పైర్ చేసేద్దాం

విద్యార్థుల ను భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సైన్స్ పై ఆసక్తిని పెంపొందిస్తూ ప్రయోగాల వైపు మళ్లించి నేటి బాలమేధావులే... రేపటి భావిశాస్త్రవేత్తలు గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభు ప్రభుత్వం ఇన్స్పైర్ మానక్ పోటీలు నిర్వహిస్తోంది. కేంద్రమానవ వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా ఇన్స్పైర్ మానక్ అవార్డులను అందజేస్తుంది. ప్రతిభ చూపిన విద్యార్థికి న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో అభినందనలు, ఆతిథ్యంతో పాటు దేశంలో పేరుపొందిన శాస్త్రవేత్తలతో సమాలోచనలు పంచుకునే అవకాశం కల్పిస్తారు. మెదక్ లోని వేస్లీ హైస్కూల్(గోల్ బంగ్లా ) లో నేటి నుంచి రెండు రోజుల పాటు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నారు. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)







5

## బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



5

## నేటి నుండి మైత్రి గ్రౌండ్‌లో స్కూల్ క్రీడలు

ఏర్పాట్లు పరిశీలించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్







# ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**మెదక్ డిసెంబర్ 3(సిరిన్యూస్):** దివ్యాంగులు ఎన్ని అడ్డంకులు ఉన్నా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి అన్నారు. బుధవారం మహిళ శిశు దివ్యాంగుల వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలను మెదక్ లోని స్టేడియంలో జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నారని అలాగే ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలను వారికి అనుగుణంగా మలుచుకొని వాటిలో విజయాలను సాధించాలని కోరారు. జిల్లాలో దివ్యాంగులకు ఏ విధమైన సమస్యలు ఉన్న వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని అలాగే దివ్యాంగులు అందరు కూడా అధైర్య పడకుండా వారికి నైపుణ్యత ఉన్నటువంటి రంగాలలో రాణించాలని తెలియజేశారు. దివ్యాంగులు వారికున్న సమస్యలను గురించి జిల్లా సంక్షేమ అధికారి కి విన్నవించడం జరిగింది.వాటన్నింటిని కూడా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం దివ్యాంగుల ఆటల పోటీలలో విజయాలు సాధించిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. భవిత సెంటర్ నైబర్హుడ్ సెంటర్స్ పిల్లలు మరియు స్టాఫ్ పిల్లలకు డ్రాయింగ్ కాంపిటీషన్స్ కండక్ట్ చేసి వారికి బహుమతులు అందజేయడం జరిగింది.గవర్నమెంట్ సెక్టార్ లో ఉన్న దివ్యాంగులు పాల్గొన్నారు. వారికి సన్మానం చేయడం జరిగిందన్నారు. భవిత సెంటర్స్ మరియు నైబ ర్ సెంటర్స్ యొక్క దివ్యాంగులు వారి సక్సెస్ స్టోరీస్ ని షేర్ చేయడం జరిగింది వారికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి అలాగే వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు అడిషనల్ పీడీ సరస్వతి, డిఎల్ఎస్ఎ పానెల్ అడ్వకేట్ నాగరాజు, మెప్మా హనుమంత్ రెడ్డి, భరోసా లీగల్ అడ్వైజర్, మరియు రామాయంపేట ప్రాజెక్టు సిడిపిఓ స్వరూప మెదక్ ప్రాజెక్టు సిడిపిఓ వెంకటరమణ మరియు జిల్లాలోని దివ్యాంగులు పాల్గొనడం పాల్గొన్నారు.








# ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్

**మెదక్ డిసెంబర్ 3(సిరిన్యూస్):** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ.. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు,బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మెదక్ ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు ఉన్నాయని, నామినేషన్లు ప్రక్రియ సజావుగా జరుగుతుందని నిబంధనల ప్రకారం స్క్రూటిని ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అవసరమైన మేరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సిఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, అదనపు ఎస్పీ మహేందర్,జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు,డిఆర్డీఓ శ్రీనివాస్ రావు,జిల్లా నోడల్ అధికారులు,ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు

## ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం

- గత పాలకులకు సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలు తప్ప మిగితావి కనిపించలేదు
- పనిచేసే సర్పంచ్ ఉంటేనే పల్లెలు అభివృద్ధి చెందుతాయి
- కిరికిరి సర్పంచ్ గెలిస్తే ఐదేండ్లు వృధా అవుతుంది
- మద్యానికి లొంగి కాళ్లలో కట్టెలు పెట్టేవారిని ఎన్నుకుంటే నిధులు రావు
- పాలిటిక్స్ ను పక్కనపెట్టి ఏకగ్రీవాలు చేసుకోండి
- హుస్నాబాద్ సభ లో సీఎం రేవంత్ రెడ్డి

**ఉమ్మడి మెదక్ బ్యూరో:నవంబర్ 03(సిరి న్యూస్)** : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోనే 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. త్వరలోనే మరో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల్లో మొత్తం లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు' లో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి పలు అభివృద్ధి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.హుస్నాబాద్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గత పదేళ్ల కాలంలో నిర్లక్ష్యానికి గురైన గౌరెల్లి రిజర్వాయర్ పనులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. గడీలు, పెత్తందార్లకు వ్యతిరేకంగా సర్దార్ పాపన్న గౌడ్ గారి నాయకత్వంలో బహుజనుల రాజ్య స్థాపనకు ఇక్కడి నుంచి శ్రీకారం చుట్టారని ఆ ప్రాంత ప్రాధాన్యతను గుర్తుచేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి కరీంనగర్, మెదక్ జిల్లాలు అండగా నిలిచిన తీరు, సోనియా గాంధీ ఇచ్చిన మాట, తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాలని డిసెంబర్ 3 న తెలంగాణ కోసం శ్రీకాంతా చారి బలిదానం చేసుకున్న ఘటనను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, శ్రీకాంతా చారి ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన ప్రజాప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో భవిష్యత్తులో తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి చేయాలన్న ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి వ్యవసాయ రంగంలో 1.04 లక్షల కోట్ల రూపాయలను వెచ్చించినట్టు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాల భర్తీ.. ఇలా చెప్పుకుంటూ వెళితే అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తుచేశారు.గత పాలకులకు సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాల అభివృద్ధి తప్ప మిగితా నియోజకవర్గాలు కనిపించలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని నియోజకవర్గాలకు ప్రాధాన్యత నిస్తూ ముందుకు సాగుతున్నట్లు సీఎం తెలిపారు.పదేళ్లు రాజకీయాలను పక్కన పెట్టి గ్రామాల్లో అందరూ ఏకమై సర్పంచ్ ను ఏకగ్రీవం చేసుకోవాలని లేదా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మెలిసి పని చేసేవారినే సర్పంచ్ లుగా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మద్యానికి ఆశపడి కాళ్లలో కట్టెలు పెట్టేవారిని ఎన్నుకుంటే గ్రామాభివృద్ధికి నిధులు రావన్నారు. కిరికిరి సర్పంచ్ వస్తే ఐదేళ్ల కాలం వృథా అవుతుందన్నారు. ఇవాళ హుస్నా బాద్ నియోజకవర్గంలో రూ.262 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశామన్నారు.రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉంటే ఎవరికీ డబుల్ బెడ్రూమ్ ఇల్లు రాలేదని, అదే తమ ప్రభుత్వం పదేళ్ల కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టి చూపించబోతున్నామని చెప్పారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, సారె పేరుతో ఇందిరమ్మ చీరలు, 200 యూనిట్ల విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయంటే మంచి ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్లేనని అన్నారు. అలాగే ఓ మంచి వ్యక్తి గ్రామ సర్పంచ్ ఉంటే గ్రామం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో మంత్రిని అయ్యాను. హుస్నాబాద్ గ్రామీణ ప్రాంతం కావడంతో ఈ అన్ని రకాలుగా అభివృద్ధికి సీఎం సహకరించాలని కోరారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ ఈ ప్రాంత రైతాంగానికి వర ప్రదాయిని గత 10 సంవత్సరాలుగా కుర్చీ వేసుకొని కడతామని ప్రగల్భాలు పలికారు కానీ ఏ మాత్రం ముందుకు కదలలేదు. కానీ ప్రజా ప్రభుత్వం లోనే గౌరవెల్లి ప్రాజెక్ట్ ముందుకు అడుగులు పడుతున్నాయన్నారు. వచ్చే సీజన్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్ ద్వారా ప్రతి పల్లెకు నీళ్ళు అందించేందుకు సీఎం చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర రావు,పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా,సిద్దిపేట జిల్లాకు కు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.
















# సీఎం టూర్ సక్సెస్

## హుస్నాబాద్ లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- ఘన స్వాగతం పలికిన మంత్రులు, అధికారులు
- జై రేవంత్ అన్న.. అంటూ మారుమోగిన సభా ప్రాంగణం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- హుస్నాబాద్ అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తా, పొన్నం విన్నపాలను నెరవేరుస్తానని హామీ





























# బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల రూరల్ డిసెంబర్ 3 సిరి న్యూస్** : గుమ్మడిదల మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రతి ఒక్కరు గెలుపుకు కృషి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కోరారు. ఎన్నికలలో భాగంగా నామినేషన్ పర్వం పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల జాబితాను మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులు తమ గ్రామాలలో ప్రజాసేవ దిశగా చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలే పార్టీ విజయానికి పునాది వేస్తుంది అన్నారు. మండలంలోని గ్రామాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీని బలపరిచిన అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి వేణు గణేష్అప్ప జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రామకృష్ణ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విరే

- బుద్దుల దుర్గ నర్సింగరావు (వీరారెడ్డిపల్లి)
- పట్నం పద్మారెడ్డి (రామ్ రెడ్డి బావి)
- పూడూరి యాదగిరి యాదవ్ (కానుకుంట)
- కొమ్ము శ్రీను (అనంతారం)
- గడ్డం లావణ్య గోవర్ధన్ రెడ్డి (నాగిరెడ్డిగూడెం)
- సూరారం మంజుల సత్తయ్య (కొత్తపల్లి)
- రాజబోయిన అనిత శ్రీనివాస్ (నల్లవల్లి)
- తలారి దయానంద్ ముదిరాజ్ (బాపూర్)

అభ్యర్థులను ప్రకటించారు.

# సదాశివపేటలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పర్యటన

**సదాశివపేట. డిసెంబర్ 3. (సిరి న్యూస్)** ఏటిగడ్డ సంఘం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి యాద గౌడ్ తండ్రి పార్టీ సీనియర్ నాయకులు వెంకా గౌడ్ ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న సంగారెడ్డి చింతా ప్రభాకర్ గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అలాగే గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అమృతమ్మ ఎమ్మెల్యే సన్మానించారు. పార్టీ నాయకుల



సమన్వయంతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తామని ఎమ్మెల్యే తో వివరించారు. గడప గడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని ఎమ్మెల్యే సూచించారు. మెలిగిరి పేట గ్రామం మాజీ ఉప సర్పంచ్ రమేష్ నూతన గృహ ప్రవేశం లో పాల్గొని రమేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. రేజింతల గ్రామంలో కేరెల్లి శ్రీనివాసరెడ్డి గృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ లో ఎమ్మెల్యే పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆత్మకూరు నగేష్, మన్సూర్, మాజీ ఎంపిటిసి హనుమంతు, మాజీ సర్పంచులు అమరేందర్ రెడ్డి, నల్లల కుమార్, హనుమంత్ రెడ్డి, నాయకులు శంభు ప్రసాద్, కృష్ణారెడ్డి, శ్రీశైలం, హుస్సేన్, శ్రీనివాసరెడ్డి, శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, అంజయ్య, యాదవ రెడ్డి, గోపాలరెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# నేటి నుండి మైత్రి గ్రౌండ్‌లో స్కూల్ క్రీడలు

### ఏర్పాట్లు పరిశీలించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు, డిసెంబర్ 3, (సిరి న్యూస్):** టీ ఆర్ ఎస్ ఎం ఏ పటాన్ చెరు ఆధ్వర్యంలో డిసెంబర్ 4 5 6 తేదీలలో నియోజకవర్గ పరిధిలో పాఠశాలల విద్యార్థుల స్పోర్ట్స్ & గేమ్స్ నిర్వహణ కోసం అన్నీ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం నాడు ఆయన ఈ గేమ్స్ కొరకు డివిజన్ పరిధి లోని మైత్రి మైదానాన్ని దగ్గరుండి సన్నద్ధం చేయించారు. టీ ఆర్ ఎస్ ఎం ఏ పటాన్ చెరువు ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ & గేమ్స్ ఈ నెల డిసెంబర్ 4,5,6 తేదీలలో నిర్వహించడానికి నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఈ క్రీడల కొరకు పటాన్ చెరు డివిజన్ పరిధి లోని మైత్రి మైదానాన్ని దగ్గరుండి జీ ఎచ్ ఎం సి ఎస్ ఎఫ్ ఏ పవన్, సిబ్బందిని పురమాయించి సన్నద్ధం చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో పాల్గొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మైత్రి మైదానాన్ని సంసిద్ధం చేయిస్తున్నట్లు, క్రీడలు జరిగే మూడు రోజులు క్రీడాకారులకు ఎటువంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జి.సాయి తేజ, స్పోర్ట్స్ సెక్రటరీ కే.నరసింహ, సెక్రటరీ బి.ప్రభాకర్ రెడ్డి, నాగిరెడ్డి, అడ్వైజర్ గోపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు విజయశ్రీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### వరద నీరు మళ్లింపు పనులు త్వరగా పూర్తి చేయాలి

అనంతరం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని జేపీ కాలనీ లో ఎస్ ఎన్ డీ పి పనులలో భాగంగా వరద నీటి తరలింపు కొరకు జరుగుతున్న నిర్మాణ పనులను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పరిశీలించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ లో జీ ఎచ్ ఎం సి నిధులతో జరుగుతున్న ఎస్ ఎన్ డీ పి (స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాం) అభివృద్ధి పనులలో భాగంగా వరద నీటి తరలింపు కొరకు నిర్మిస్తున్న డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులను ఈరోజు పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పరిశీలించారు. నిర్మాణ లోపాలు లేకుండా డ్రైనేజీ వ్యవస్థను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, భారీ వర్షాలకు వరద నీరు రోడ్లపై ప్రవహించి కాలనీలలోని ఇళ్ళలోకి చేరకుండ, లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్ళు ముంపునకు గురికాకుండా, జిహెచ్ఎంసి నిధులతో నిర్మిస్తున్న వరద నీటి తరలింపు డ్రైనేజీ వ్యవస్థ పూర్తయితే, భారీ వర్షాలకు ఇళ్ళలోకి చేరే వరద నీటి సమస్య నుండి విముక్తి పొందుతారని తెలిపారు.








# ఇన్ స్పైర్ చేసేద్దాం

- నూతన ఆవిష్కరణల దిశగా ముందుకు
- భావి భారత శాస్త్రవేత్తలకు బాసటగా
- నేటి నుంచి మెదక్ (గోల్ బంగ్లా ) లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్
- 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అవకాశం
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా శాఖ అధికారులు



**మెదక్ ప్రతినిధి:నవంబర్ 03(సిరి న్యూస్):**విద్యార్థుల ను భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సైన్స్ పై ఆసక్తిని పెంపొందిస్తూ ప్రయోగాల వైపు మళ్లించి నేటి బాలమేధావులే... రేపటి భావిశాస్త్రవేత్తలు గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభు ప్రభుత్వం ఇన్స్పైర్ మానక్ పోటీలు నిర్వహిస్తోంది. ప్రయోగాలు, వినూత్న ఆలోచనలు చేయ డం, శాస్త్రవేత్తలుగా రాణించాలనుకునే విద్యార్థులకు ఇన్స్పైర్ మానక్ ఒక వరం. కేంద్రమానవ వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా ఇన్స్పైర్ మానక్ అవార్డులను అందజేస్తుంది. ప్రతిభ చూపిన విద్యార్థికి న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో అభినందనలు, ఆతిథ్యంతో పాటు దేశంలో పేరుపొందిన శాస్త్రవేత్తలతో సమాలోచనలు పంచుకునే అవకాశం కల్పిస్తారు. వినూత్న ఆలోచనలతో దరఖాస్తు చేసుకొని జిల్లా, రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్లలో ఉత్తమ ప్రదర్శనగా ఎంపికై తరువాత జాతీయస్థాయి ప్రదర్శనలో పాల్గొనాల్సి ఉంటుంది. మెదక్ లోని వేస్లీ హైస్కూల్(గోల్ బంగ్లా) లో నేటి నుంచి రెండు రోజుల పాటు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నారు. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## సైన్స్ విద్యార్థి ఆలోచనతో..

అటవీ జంతువుల బారి నుంచి వ్యవసాయ పంటలను కాపాడు కోవడానికి వ్యవసాయ క్షేత్రం చుట్టు ఫినిషింగ్ ఏర్పాటు చేసి రిమోట్ తో ఆపరేట్ చేస్తే ఫలితం ఉంటుందని సైన్స్ క్లాస్ లో ఒక విద్యార్థి సూచించాడు. అతడిలో బాల మేధావి పురుడు పోసుకుంటున్నాడని గుర్తించిన ఉపాధ్యాయులు ఈ ఆలోచన 'ఇన్ స్పైర్' ప్రోగ్రాంకు పంపించారు. ప్రభుత్వం సదరు ప్రతిపాదనను ఎంపిక చేసి రూ.10 వేలు నగదు ఆవార్డును అందించింది. దీంతో ఆ విద్యార్థి భావి శాస్త్రవేత్త తరహాలో జాతీయ స్థాయి పోటీలకు వెళ్లగలిగారు. ఇలాంటి చిన్నారుల చురుకైన మెదళ్లలో మెదిలే ఆలోచనలకు ప్రోత్సాహాన్ని ఇవ్వడమే ఇన్స్పైర్ కార్యక్రమ లక్ష్యం. సమాజాభివృద్ధికి భావితరాలకు ఉపయోగపడే ఆలోచనలను చిన్నారుల చురుకైన మెదళ్లలో ప్రేరేపించడం, సైన్స్ అధ్యయనం పట్ల ఆస క్తిని పెంపొందించడం ఇన్స్పైర్ ప్రధాన లక్ష్యాలు కేంద్ర ప్రభుత్వం 2008లో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఆరో తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్థుల కోసం మూడు పథకాల ద్వారా ఐదు రకాల ప్రోగ్రాంలను అమలు చేస్తోంది. ఇన్స్పైర్ అంటే 'ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్స్పైర్ రీసెర్చ్'.. ఇది బేసిక్ నేచురల్ సైన్స్లకు సంబంధించి విద్యార్థుల్లో అభిరుచిని పెంపొందింపచేయడానికి సామర్థ్యాలను వృద్ధి చేయించడానికి డీఎస్టీ ప్రారంభించిన కార్యక్రమమే ఇన్స్పైర్. ఇది అమలు చేసే మూడు పథ కాల్లో మొదటి స్కీం ఫర్ ఎర్లీ అట్రాక్షన్ ఆఫ్ టాలెంట్ ఫర్ సైన్స్ (ఎస్ఈ ఏఈటీఎస్) ఇందులో రెండు ఉప కార్యక్రమాలు ఉన్నాయి. అవి ఇన్స్పై ర్ అవార్డుమనక్, ఇన్స్పైర్ ఇంటర్న్షిప్, రెండోది స్కాలర్షిప్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎస్హెచ్). మూడోది అస్యూర్డ్ ఆపర్చునిటీ ఫర్ రిసెర్చ్ కెరియర్ (ఏఓఆర్సీ). ప్రస్తుతం పాఠశాల స్థాయి విద్యార్థుల కోసం మనక్ ప్రోగ్రాంకి ప్రకటన విడుదలైంది.



## మానక్ ఎవరికోసం...

ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం ఇన్స్పైర్-మనక్ (మిలియన్ మైండ్స్ ఆగ్మెంటింగ్ నేష నల్ యాస్పిరేషన్ అండ్ నాలెడ్జ్) ప్రోగాం రూపొందించారు. అంటే... ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 10 నుంచి 17 సంవత్సరాల వయస్సు ఉన్న బాలబాలికలు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. తద్వారా లక్ష మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. తమ చుట్టు ప్రక్కల పరిస్థితులు వాతావరణంలో ఎదురయ్యే రకరకాల సామా జిక సమస్యలకు విద్యార్థుల చురుకైన మెదళ్లలో మెదిలే పరిష్కారాలను వెలికితీయడమే మనక్ లక్ష్యం.

## దేశవ్యాప్తంగా లక్ష అవార్డులు..

దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది బడుల నుంచి 10 లక్షల ఆలోచనలను సేకరించి అందులో ఉత్తమమైన లక్ష పరిష్కారాలను ఎంపిక చేస్తారు. వీటిని సూచించిన లక్ష మంది విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగే సైన్స్ ఎగ్జి బిషన్లలో పాల్గొనడానికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అవార్డులను ప్రభుత్వం అందిస్తోంది. దీంతో విద్యార్థులు తమ ఆలోచనలకు నమూనా లను తయారు చేసి సదరు ఎగ్జిబిషన్లతో హాజరు కానున్నారు.. దేశవ్యా ప్తంగా అన్ని రాష్ట్రాల్లో జిల్లాస్థాయిలో జరిగిన పోటీల నుంచి 10 వేల ఉత్తమ ఆలోచనలను గుర్తిస్తారు. వాటిని అందించిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి నమూనాలను తయారు చేయాల్సి ఉంటుంది. ఇందుకు అవసరమైన సాయాన్ని అందించేందుకు ప్రతీ విద్యా ర్థికి ఒక మెంటర్ను నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్-ఇండియా (ఎన్ఐఎ ఫ్) ఇతర ప్రముఖ టెక్నాలజీ సంస్థలు ఏర్పాటు చేస్తాయి. ఆపై జాతీయ స్థాయిలో అంతిమంగా ఎంపికైన 60 ప్రాజెక్టులు రాష్ట్రపతి భవన్లో జరిగే వార్షికోత్సవ ఉత్సవాల్లో ప్రదర్శించబడుతాయి. ఇందులో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి రూ. 25 వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తారు.





## విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించేందుకే: విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి మెదక్

విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించేందుకు ఈ వైద్యానిక ప్రదర్శన లు నిర్వహిస్తున్నాము. అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనటానికి ఇదో మంచి వేదికగా ఉపయోగపడుతోంది. సైన్స్ ఫెయిర్ జయప్రదానికి ప్రత్యేకంగా 17 కమిటీలు వేశాం. అన్ని పాఠశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రదర్శనలు తిలకించాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సైన్స్ ఫెయిర్ ను ప్రారంభిస్తారు.



## సృజనాత్మకతను వెలికితీసేందుకు: చిలుముల రాజిరెడ్డి జిల్లా సైన్స్ అధికారి

ఉపాధ్యాయులు విద్యార్థుల ఆలోచన లకు మరింత మెరుగులు దిద్ది నాణ్యమైన సైన్స్ ప్రాజెక్టుల తయారికి ప్రోత్సాహం అందించాలి. సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించటం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదం చేస్తుంది. జిల్లాస్థాయి ఇన్స్పైర్ పోటీలకు 54, సైన్స్ ఫెయిర్ పోటీలకు సుమారు 400 వరకు ఎగ్జిబిట్లను ప్రదర్శించనున్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు ఆటలు, చిత్రలేఖనం పోటీలు



**మనోహరాబాద్, డిసెంబర్ 3. సిరి న్యూస్) :** దివ్యాంగ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆటలు, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం మండలంలోని కాళ్లకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకట స్వామి, పాఠశాల ఇన్చార్జ్ ఉపాధ్యాయురాలు ఉమాదేవి, భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు రజిని విద్యార్థిని, విద్యార్థుల తల్లి దండ్రుల సమక్షంలో విద్యార్థులకు ఆటల పోటీలు, చిత్రలేఖనం తది తర కార్యక్రమాలు నిర్వహించారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలను ప్రోత్సహించాలని, ఉన్నత చదువులు చదివించేటట్లు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు భవిత కేంద్రానికి పంపాలని తల్లిదండ్రులను కోరారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రత్యేక పద్ధతులు ద్వారా ప్రత్యేక శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు, ప్రత్యేక పద్ధతుల ద్వారా విద్యార్థులకు బోధన అందిస్తారని, వివిధ రకాల వైకల్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింగం, స్టెల్లా రాణి, కవిత, రత్నశ్రీ, ముఖీద్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చిలిపిచేడ్ మొదలైన నామినేషన్

- 19 గ్రామపంచాయతీలు 4,నామినేషన్ కేంద్రాలు
- ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, ఎమ్మార్వో సహదేవ్ పరిశీలన



**చిలిపిచేడ్ (సిరిన్యూస)** :స్థానిక ఎన్నికల సందర్భంగా మూడవ విడతలో భాగంగా చిలిపిచేడ్ మండలంలో 19 గ్రామ పంచాయతీలకు బుధవారం నామినేషన్ ప్రక్రియ మొదలైంది. మొదటిరోజు కావడంతో ఎంపీడీవో, మండల ఆఫీస్ కార్యాలయంకు అభ్యర్థులు నామినేషన్ వేయుటకు అధిక సంఖ్యలో. నామినేషన్ ప్రక్రియను హెల్ప్ డిస్క్ లు నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, ఎమ్మార్వో సహదేవ్ 4, నామినేషన్ కేంద్రాలను పరిశీలించి అభ్యర్థులకు అవగాహన కల్పించి సమస్యలను నివృత్తి చేయాలని అధికారులకు సూచించారు. వివిధ గ్రామ పంచాయతిల సంబంధించిన వారు వచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ వేశారు. అధికారులు ఆర్డీవో మైపాల్ రెడ్డి, ఎమ్మార్వో సహదేవ్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీవో శ్యాం కుమార్, ఆర్ఐ సునీల్ చౌహన్, ఎస్ఐ నర్సింలు, పోలీస్ సిబ్బంది పకడ్బందీగా నామినేషన్ వద్ద ఎవరికి ఇబ్బంది పడకుండా బార్కెట్లు ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఆశ్చర్యపోయిన మున్సిపల్ కమిషనర్



**తూప్రాన్ డిసెంబర్ 3 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పదో వార్డు వెంకటాపూర్ గ్రామంలో బుధవారం రోజు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి పరిశీలించారు ఈ వార్డులో సంవత్సరాల తరబడి అభివృద్ధికి నోచుకోని గ్రామం ఇన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయా అండర్ డ్రైనేజ్ సిసి రోడ్లు యూత్ భవనం ఎందుకు పెండింగ్ లో ఉన్నాయి అని గ్రామస్తులను అడగడంతో గ్రూప్ రాజకీయాలతో మా గ్రామం అభివృద్ధికి ముందుకు సాగలేక పోయింది అని గ్రామస్తులు ఈ విధంగా చెప్పుకొచ్చారు వెంకటాపూర్ పరిధిలో నాలుగు కంపెనీలు ఉన్నాయి రెండు పెట్రోల్ పంపులు ఉన్నాయి రియల్ ఎస్టేట్ వారు చేసేన వెంచర్లు కూడా ఉన్నాయి కానీ గ్రూపు రాజకీయాల వల్ల మా విలేజ్ లో అభివృద్ధి పనులు మాత్రం జరగలేదు అని కమిషనర్ గారికి తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పదహారు వార్డులలో ఆదాయం వచ్చేది మా పదో వార్డులో కానీ అభివృద్ధి జరిగేది పక్క వార్డు లో మా వార్డు పరిస్థితి ఇంత అధ్వానంగా చేసిన గ్రూపు రాజకీయాలు అని చెప్పుకొచ్చాడు గ్రామస్తులు శ్రీపాల్ రెడ్డి ఆంజనేయులు గౌడ్ లక్ష్మణ్ శ్యామ్ ఆనంద్ శ్రీధర్ గౌడ్ జరగాల్సిన పనులు చూపించారు సరే పనులన్నీ జరిగేలా ప్రయత్నం చేస్తానని చెప్పి నా తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తనతోపాటు ఉన్న మున్సిపల్ సిబ్బంది నరేష్ ప్రశాంత్





## కుక్కను తప్పించబోయి అదుపు తప్పిన ద్విచక్ర వాహనం

- గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**నార్సింగి, డిసెంబర్ 03 (సిరి న్యూస్)** : ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రాగా తప్పించ బోయిన వ్యక్తికి తీవ్ర గాయాలయి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బక్కన్నగారి అంజన్ రెడ్డి (50) తండ్రి నారాయణరెడ్డి ఈ నెల 1 న సోమవారం ఉదయం తన స్వంత పని నిమిత్తం తన ద్విచక్ర వాహనం పై చేగుంటకు వెళ్ళి నార్సింగి కి తిరిగి వస్తుండగా మార్గ మధ్యంలో మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డు పై గల మహర్షి విద్యాలయం వద్దకు చేరుకోగా దారికి కుక్క అడ్డం వచ్చింది. దానిని తప్పించే క్రమంలో అంజన్ రెడ్డి వాహనం అదుపు తప్పి కింద పడి తీవ్ర గాయాలు అయి అపస్మారక స్థితి లోకి వెళ్ళిపోయాడు. ఘటనను గమనించిన కొందరు పక్కనే గల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు విషయం తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్ సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. అంజన్ రెడ్డి అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 2 మంగళవారం రాత్రి 8:30 ప్రాంతంలో మరణించారు. మృతుని భార్య బక్కన్నగారి సౌమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన తెలిపారు.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

- శంకరంపేట్ ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి

**పెద్ద శంకరంపేట డిసెంబర్ 3 (సిరి న్యూస్)** :పెద్ద శంకరంపేట.. సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం తన కార్యాలయంలలో మాట్లాడుతూ. ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం.. షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైనా ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. అందువలన సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి హెచ్చరించారు....






# జర్నలిస్టుల మహా ధర్నా సూపర్ హిట్ !

- తక్షణమే ప్రభుత్వం మేల్కొనాలి !
- జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి!

**సంగారెడ్డి: డిసెంబర్ 3 (సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని, జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టి యు డబ్ల్యూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులో జరిగిన మహాధర్నా విజయవంతం అయిందని ఆయన పేర్కొన్నారు రాష్ట్రం నలు మూలల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చారని తెలిపారు ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని ప్రతి మండలం నుంచి ప్రతి పట్టణం నుంచి జర్నలిస్టులంతా తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయ్యిందని అయినప్పటికీ కొత్త కొటేషన్ కార్డులు ఇవ్వడం లేదని, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించడం లేదని హెల్త్ కార్డులను పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు దీనికి తోడు జర్నలిస్టులకు సంబంధించిన కమిటీలను వేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు హైదరాబాదులో జరిగిన ధర్నాలో ప్రతి ఒక్కరూ ఇదే విషయాన్ని డిమాండ్ చేశారని తెలిపారు బుధవారంతో సరిగ్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తయ్యాయని, ఈ సందర్భంగా జర్నలిస్టులను విస్మరించడం తగదన్నారు గొంతెమ్మ కోరికలను జర్నలిస్టులు కోరడం లేదని గతంలో అమలు చేసిన వాటినే సంపూర్ణ స్థాయిలో అమలు చేయాలని అడగడం తప్పా? అని ప్రశ్నించారు. జర్నలిస్టుల్లో అనేకమంది పేద మధ్యతరగతి వర్గాల వారు ఉన్నారని వారంతా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న సంగతిని గుర్తించాలన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని మహా ధర్నాద్వారా ఆయన మేల్కొనాలని చెప్పారు. తక్షణమే హెల్త్ కార్డులను.



# సీఎం రేవంత్ రెడ్డి హిందూ వ్యతిరేకి

- బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు బలరాం



**పటాన్ చెరు, డిసెంబర్ 3, (సిరి న్యూస్):** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హిందూ వ్యతిరేకి అని సంగారెడ్డి జిల్లా బి జె పీ కౌన్సిల్ సభ్యులు బలరాం ఆరోపించారు. నిన్న రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించారు. బిజెపి సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బలరాం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హిందువుల మనోభావాలను దెబ్బ తీసేలా మాట్లాడడం బాధాకరమని బలరాం ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ ఇటు వంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ లబ్ది కోసం హిందూ దేవుళ్లను విమర్శించే నైతిక హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు. ఇతర మతాలను దూషించే దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. రాజకీయ లబ్ది కోసం హిందూ దేవుళ్లను దూషించే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఇదేవిధంగా మాట్లాడితే రానున్న రోజులలో ప్రజా క్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రోత్సాహకం

- కానుకుంట ఉపాధ్యాయుల వినూత్న ప్రయత్నం




**గుమ్మడిదల, డిసెంబర్ 3 (సిరి న్యూస్):** విద్యార్థులకు పాఠశాల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు ప్రతిరోజు తప్పకుండా హాజరయ్యే విధంగా ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ తెలిపారు. బుధవారం గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట ఉన్నత పాఠశాలలో 100 శాతం విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా ప్రోత్సాహక బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఈనెల సైన్స్ ఉపాధ్యాయురాలు రాజేశ్వరి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుకు దాతగా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా విద్యార్థులలో చైతన్య పరచడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఏదో ఒక కారణంతో పాఠశాలకు రాకుండా ఉండకుండా ప్రోత్సాహక బహుమతులు అందించినట్లయితే ప్రతి విద్యార్థి తప్పకుండా పాఠశాలకు హాజరవుతున్నారని తెలిపారు. విద్యార్థులు ప్రతినెల దాదాపుగా వంద శాతం పాఠశాలలో హాజరు నమోదు చేసుకుంటున్నారని తెలిపారు.

## జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో

# విశిష్ట వక్తగా ప్రొఫెసర్ ప్రీతి




**పటాన్ చెరు, డిసెంబర్ 3, (సిరి న్యూస్);** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా పాల్గొని, తన నైపుణ్యాలను ఇతరులతో పంచుకుంటున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భువనేశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల లో ఈనెల 1-2 తేదీలలో డేటా ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ టెక్నాలజీపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆమె విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. అందులో ఆమె ఐవోటీ, సెన్సార్ టెక్నాలజీల పై అంతర్దృష్టి తో కూడిన ప్రసంగం చేయడమే గాక, అత్యాధునిక దృక్పథాలు, వాస్తవ ప్రపంచ వినియోగాలను పరిచయం చేసినట్టు పేర్కొన్నారు. ఇది ఆయా ప్రతినిధుల ప్రశంసలను అందుకోవడమే గాక, విశిష్ట అతిథులు కేఐఐటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ గణపతి పాండా, బీసీయూటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఎ.రత్, ఎస్ఓఏ విశ్వవిద్యాలయ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ పి.కె.పాత్ర, ఐఎంఐటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ దేబీప్రసాద్ దాస్ వంటి ప్రముఖులు ఆమెను సత్కరించినట్టు తెలియజేశారు. దీనికి ముందు, ఇండోర్ లోని శ్రీ వైష్ణవి విద్యాపీఠ్ విశ్వవిద్యాలయ సహకారంతో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ)లోని విద్యా, పరిపాలనాభివృద్ధి కేంద్రం (ఏఏడీసీ) నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ)లో కూడా ప్రొఫెసర్ పర్వేకర్ విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. పరిశోధనను సాధికారపరచడం: ప్రభావవంతమైన పరిశోధన అభివృద్ధికి సాధనాలు, సాంకేతికలు అనే ఇతివృత్తంతో ఈ ఎఫ్ డీపీ సాగిందన్నారు. పరిశోధన నీతి, కాపీరైట్ సాధనాలు, ఉత్తమ పద్ధతులపై ప్రభావవంతమైన సెషన్ ను పర్వేకర్ నిర్వహించి, విద్యా పరిశోధనలో సమగ్రత, నాణ్యత ప్రాముఖ్యతను వివరించినట్టు తెలియజేశారు. విశ్వవిద్యాలయం తరపున పలు వేదికల లో ప్రొఫెసర్ పర్వేకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు పలువురు గీతం ఉన్నతాధికారులు హర్షం వెలిబుచ్చారు.




# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




**సదాశివపేట. డిసెంబర్ 3. (సిరి న్యూస్)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట లో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఎంతో అర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సదాశివపేటలోని దివ్యాంగుల స్కూలును సందర్శించి, విద్యార్థులతో మమేకమై వారికి ఫ్రూట్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని పెంచుతూ ఒక దివ్యాంగ విద్యార్థిని సత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. మురళీకృష్ణ మాట్లాడుతూ: దివ్యాంగత అనేది బలహీనత కాదు. ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రేమ, ఆదరణ, ధైర్యం కావాలి. దివ్యాంగుల జీవితాలలో ఆశ, ఆత్మవిశ్వాసం నింపడం మన సమాజ బాధ్యత. ఈ రోజు పిల్లలతో గడపడం ఎంతో సంతోషాన్నిచ్చింది అని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బంగ్లాభారతి ఈ కార్యక్రమానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ దివ్యాంగులపై ప్రేమ, సేవ, ఆదరణ చూపించడం మనిషితనానికి ప్రతీక. విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించడం ఎన్ఎస్ఎస్ ముఖ్యమైన లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా మా కళాశాల విద్యార్థులు మానవీయతను మరింతగా అర్థం చేసుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శకుంతల, శంకరయ్య, రాజకుమార్, మండల విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- **హాజరైన వందలాది మంది అయ్యప్ప భక్తులు**



**పటాన్ చెరు, డిసెంబర్ 3, (సిరి న్యూస్)** పటాన్ చెరు పట్టణంలో రాజ బోయిన కుమార్ యాదవ్ రాజ బోయిన సంతోష్ యాదవ్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి 18 వ పడిపూజ ఘనంగా నిర్వహించారు, శ్రీ హరిహరన్ తాంత్రి గురుస్వామి ఆధ్వర్యంలో 18 కలశాల పూజ నిర్వహించారు. ఈ 18వ పడి నారీ కేల పూజ నిర్వహించడం, గురు స్వామి చెప్పిన మూల మంత్రం, ఎప్పుడు మర్చి పోలేని అనుభూతిని కలిగించిందని, ఇది నేను మా కుటుంబ సభ్యులు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానని సంతోష్ యాదవ్ తెలిపారు, పెద్దపులి ఈశ్వర్, వడ్ల నగేష్ చారి బృందం భజన పాటలు భక్తి పారవశ్యం లో ముంచేత్తాయి. వందలాది మంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో ప్రాంగణమంతా ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అని మారుమ్రోగింది, పూజ అనంతరం వారి కుటుంబ సభ్యుల స్వహస్తాలతో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ మహా పడి పూజకు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మారేడు పల్లి కిట్టు ఫహిల్మాన్, లడ్డు పహిల్మాన్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, పలువురు హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో పూర్తిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా పూజ నిర్వహకులు సంతోష్ యాదవ్ మాట్లాడుతూ ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దీవెనలతో 18 వ పడి పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు, ఈ పూజ కార్యక్రమంలో రాజ బోయిన కుటుంబ సభ్యులు వందలాది మంది అయ్యప్ప స్వాములు, పుర ప్రముఖులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శేరిలా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సల్ల పద్మ మహేష్



**వెల్దుర్తి, డిసెంబర్ 03,. సిరి న్యూస్):** వెల్దుర్తి మండలం శేరిలా గ్రామం లో బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ సల్ల మహేష్ యాదవ్ సతీమణి సల్ల పద్మ సర్పంచ్ అభ్యర్థిగా తమ నామినేషన్ను దాఖలు చేశారు. బుధ వారం తన నివాసం నుండి స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వరకు తన భర్త సల్ల మహేష్ యాదవ్ తో కలిసి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం ఎన్నికల అధికారులకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మహేష్ బండ వెంకటి, చల్ల భూమయ్య, చెంది కిష్టయ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ సర్పంచ్ గా అభ్యర్థిగా వేణుగోపాల్ నామినేషన్



**చేగుంట డిసెంబర్ 03,సిరి న్యూస్) :** మండలంలో సర్పంచుల నామినేషన్ ప్రక్రియలో భాగంగా, బుధవారం మసాయిపేట్ పట్టణం సర్పంచ్ జనరల్ రిజర్వ్ స్థానం కావడం తో, గ్రామ బిజెపి పార్టీ బలపర్చిన మండల బిజెపి మాజీ అధ్యక్షులు పాపన్న గారి వేణుగోపాల్నా మినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ఎంపీ రఘునందన్ రావు ఆశీస్సులతో పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని, గ్రామాభివృద్ధికి నిస్వార్థ సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్,సినియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడుత నామినేషన్లు ప్రారంభం




**వెల్దుర్తి,డిసెంబర్ 03 ,(సిరి న్యూస్) :** వెల్దుర్తి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల మూడవ విడత నామినేషన్ ప్రక్రియ బుధ వారం మొదలైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మూడవ విడత నామినేషన్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మొదటిరోజు సర్పంచుకు 25 వార్డు మెంబర్లకు 35 గాను నామినేషన్లు వేశారని తెలిపారు. బుధవారం నుంచి మొదలై మూడు రోజులపాటు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు నూతన బ్యాం క్ అకౌంట్ తప్పనిసరి అని, పాత అకౌంట్లు చెల్లవని పేర్కొన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్ నామినేషన్ వేసే అభ్యర్థులు నిబంధనలను తప్పనిసరిగా ఆచరించాలని చెప్పా రు. రిజర్వడ్ స్థానాలలో పోటీ చేసే అభ్యర్థు లు కుల ధ్రువీకరణ పత్రం, లేదా ఫామ్-03 గెజిటెడ్ ఆఫీసర్స్ డిక్లరేషన్ తప్పనిసరి అని, ఎన్నికల నిబంధనలను అందరూ తప్పక పా టించాలని పేర్కొన్నారు. సర్పంచి వార్డ్ మెంబర్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందివ్వడానికి హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎన్నికల నియమావళిని అందరూ పాటించి ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరపడానికి సహకారం అందంచాలి అని కోరారు.

## మండలంలో మొదలైన నామినేషన్ ప్రక్రియ



**నర్సాపూర్ డిసెంబర్ 3 (సిరి న్యూస్) :** స్థానిక ఎన్నికల సందర్భంగా మూడవ విడతలో భాగంగా నర్సాపూర్ మండలంలో 35 గ్రామ పంచాయతీలకు బుధవారం నామినేషన్ ప్రక్రియ మొదలైంది మొదటి రోజు కావడంతో ఎంపీడీవో కార్యాలయంకు అభ్యర్థులు నామినేషన్ వేయుటకు అధిక సంఖ్యలో వచ్చారు నామినేషన్ ప్రక్రియను , హెల్ప్ డిస్క్ ను నర్సాపూర్ ఆర్డిఓ మైహిపాల్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ పరిశీలించి అభ్యర్థులకు అవగాహన కల్పించి సమస్యలను నివృత్తి చేయాలని అధికారులకు సూచించారు వివిధ గ్రామ పంచాయతీలకు సంబంధించిన అభ్యర్థుల అవగాహన లేక నామినేషన్ పత్రాలలో తప్పులు రాయడం తో కొద్దిగా ఇబ్బంది పడ్డారు నామినేషన్ ముగిసే సమయానికి మండలంలో వార్డ్ మెంబర్ 46 సర్పంచ్ 14 నామినేషన్ దాఖ లు అయినవి ఎన్నికల అధికారులు తెలిపారు



# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల చేరిక



**కౌల్చారం డిసెంబర్ 03 (సిరి న్యూస్) :** కౌల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన సుమారు కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 150 మంది కార్యకర్తలు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు ఆ గ్రామ మాజీ సర్పంచ్ చలం యాదయ్య ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నాయకులు ధనరాజ్ గోపాల్ సమక్షంలో నర్సాపూర్ సునీత లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీసులో గులాబీ గూటికి చేరారు స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎవరు ఎప్పుడు ఏ పార్టీ మారతారో తెలియడం లేదు మొదటి రోజు నామినేషన్లు ప్రారంభం కాగానే సునీత లక్ష్మారెడ్డి కి మంచి పట్టు ఉన్న అప్పాజీపల్లి కి చెందిన మెజారిటీ ప్రజలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా పార్టీ పట్టిసీత కోసం పనిచేస్తామని అన్నారు.

# జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం, ఐడియా పిచ్చింగ్ పోటీలు







**నర్సాపూర్ డిసెంబర్ 3 (సిరి న్యూస్):** డిసెంబర్ 3 అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం విరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ "సామాజిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి వైకల్య సమ్మిళిత సమాజాలను పెంపొందించడం"అంశంపై కార్యక్రమం నిర్వహించారు రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా ప్రపంచ వ్యాప్తంగా ప్రధాన కార్యక్రమాలు నిర్వహిస్తారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే మాట్లాడుతూ "పవరింగ్ టుమారో: ఇన్నోవేషన్, ఇంటెలిజెన్స్ & ఇంపాక్ట్ ఇన్ ది ఫ్యూచర్ ఎనర్జీ ల్యాండ్ స్కేప్" అనే అంశంపై , ఇంధన రంగాన్ని రూపొందించడంలో IEEE పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. నూతన ఆవిష్కరణలతో నూతన ఆలోచనలతో విద్యార్థులకి కొత్త సాంకేతిక పద్ధతుల ద్వార మానసిక విద్యార్థులకు సహాయపడే విధముగా కృషి చేయాలి అని అన్నారు. నిత్య జీవితంలో వికలాంగులకు ఏ విధంగా సహాయం చేయాలో ఉదాహరణ ద్వార విద్యార్థులకి వివరించారు.కళాశాలలో సహాయక సాంకేతికత ల్యాబ్ ను 2009లో ఎంతో దూరదృష్టితో శ్రీ విష్ణు విద్యా సంస్థల ఛైర్మన్ కె విష్ణు రాజు ఎంతో ముందు చూపుతో ప్రారంబించారు. ATL ద్వార మానసిక బుద్ధి మాంద్యత అంగవైకల్యం వారికి సహాయం చేసేందుకు ఈ ATL కేంద్రం సహాయ పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్ సునీత దేవి, హెడ్ డిపార్ట్మెంట్ అఫ్ రిహాబిలిటేషన్ అఫ్ సైకాలజీ డి.రఘు,ఫౌండర్ అఫ్ క్రైటికి ఇన్నోవేషన్స్, , హైదరాబాద్, తరుణ్ హెడ్ ఆపరేషన్స్ రైసింగ్ సన్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్, హైదరాబాద్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ K.లక్ష్మీ ప్రసాద్ కళాశాల వివిధ విభాగ అధిపతులు, (HODs), డీన్స్, ఫాకల్టీ మెంబర్స్, , ఇంజనీరింగ్ కళాశాల ల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తూప్రాన్ పోలీస్ అవేర్నెస్ ప్రోగ్రాం



**తూప్రాన్ డిసెంబర్ 3 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలో జరిగే స్థానిక సాధారణ రెండవ విడత ఎన్నికలలో భాగంగా బుధవారం రోజు రాత్రి తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో ఎస్పీ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాలలో భాగంగా గతంలో ఉన్న కేసులపరంగా పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పోలీస్ వారు సూచించే ఎన్నికల నియమాలను దృష్టిలో పెట్టుకొని సహకరించాలని పాదదర్శకంగా ఎన్నికలు జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఓట్లు వేసి విధివిధానాల పట్ల ప్రవర్తన నియమవాలి ప్రచారం ఎలా చేయాలి ఏ టైంలో చేయాలి అని ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలు పాటించాలని ఎలక్షన్ నిర్వహించే టైములో పోలీసులు తెలిపిన సూచనలకు ప్రకారం ప్రజలు సహకరించాలని ప్రశాంతమైన వాతావరణం లో ఎలక్షన్లు జరుపుకోవాలని ఎలాంటి ప్రలోభాలు పెట్టకుండా ప్రజలను స్వేచ్ఛగా ఓట్లు వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఘణపూర్ గ్రామం అంటే జరగబోయే స్థానిక ఎలక్షన్లలో ఆదర్శ గ్రామంగా నిలవాలని మీ గ్రామస్తులకు సూచనలు ఇస్తున్నాను తూప్రాన్ డి ఎస్ పి నరేందర్ గౌడ్ చెప్పారు ఈ కార్యక్రమంలో సిఐ రంగా కృష్ణ ఎస్ఐ శివానందం పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆ మేనేజర్ వేధింపులు భరించలేను..?



**మెదక్ డిసెంబర్ 3(సిరిన్యూస్) :** మెదక్ పట్టణ కేంద్రంలోని విశాల్ మార్ట్ మేనేజర్ కిరణ్ వేధింపులు తాళలేక అందులో పనిచేస్తున్న మెదక్ పట్టణం నవాబుపేటకు చెందిన దుర్గాప్రసాద్ (21) పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అది గమనించిన కుటుంబీకులు మెదక్ ఏరియా హాస్పిటల్ తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు.గాంధీ హాస్పిటల్ చికిత్స పొందుతూ కొద్దిసేపు క్రితం మృతి చెందినట్లు పట్టణ సిఐ మహేష్ తెలిపారు. విశాల్ మార్ట్ మేనేజర్ కిరణ్ పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు.

# మండలంలో మొదటిరోజు ప్రారంభమైన నామినేషన్లు



**శివంపేట్ డిసెంబర్ 3( సీరి న్యూస్) :** శివంపేట మండలంలో భారీగా నామినేషన్లు వేశారు. బుధవారం ప్రారంభం కావడంతో సందడిగా నామినేషన్ కేంద్రాలు వద్ద రద్దీ ఏర్పడింది. మండలంలోని 37 గ్రామపంచాయతీలు 312 వార్డు సభ్యులు స్థానాలకు పోటీ జరగనున్న నేపథ్యంలో 10 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేశారు. ఈనేపథ్యంలో ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ అన్ని నామినేషన్ ప్రక్రియలు పాదర్శకంగా శాంతియుతంగా జరుగుతున్నాయని ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేయబడ్డాయని అన్నారు.

## కొల్చారం మండలం సర్పంచ్ స్థానాలకు 9 నామినేషన్లు

- వార్డు సభ్యుల నామినేషన్లు 19

**కొల్చారం డిసెంబర్ 3( సిరి న్యూస్)** <కొల్చారం మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీల ఎన్నికల నామినేషన్లకు మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 8 మంది వార్డు మెంబర్ల స్థానాలకు 19 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు

# తూప్రాన్ మండలంలో మూడు వార్డులు ఏకగ్రీవం



**తూప్రాన్ డిసెంబర్ 3 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలో స్థానిక సాధారణ రెండవ విడత ఎన్నికలలో భాగంగా నామినేషన్ల స్క్రూటిని బుధవారం నిర్వహించగా నామినేషన్లన్నీ కరెక్ట్ గానే ఉన్నట్లు ఎంపీడీవో షాలిక తెలిపారు తూప్రాన్ మండలంలో 14 గ్రామపంచాయతీలలో 47 మంది సర్పంచ్ అభ్యర్థిలు నామినేషన్ వేసినట్టు.114 వార్డులకు 297 మంది వార్డు సభ్యులు నామినేషన్లు చేసినట్లు తెలిపారు తూప్రాన్ మండలం కోనాయపల్లి పిబి గ్రామంలో రెండు వార్డులకు ఒక్కొక్కరు నామినేషన్ వేశారని మూడో వార్డు నుంచి పంది మల్లయ్య, ఐదో వార్డు నుంచి జంగం వెంకటేష్ నామినేషన్ వేశారు ఏకగ్రీవంగా ఎన్నికైన ఇద్దరు సభ్యులను అలాగే ఇమాంపూర్ గ్రామంలో ఐదో వార్డుకు మన్నే అరుణ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ ముగ్గురు వార్డు సభ్యులను సైతం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అధికారికంగా ప్రకటిస్తామని ఎంపీడీవో షాలిక తెలిపారు

# రోళ్ళపాడులో బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్



- కాంగ్రెస్ గుండెల్లో గుబులు
- రోళ్లపాడు పంచాయతీలో అసలేం జరుగుతుంది
- దొరల కనుసైగల్లోనే ఈ ఆటనా
- పటేళ్లు చెప్పిందే వేదమా... ఇంకెన్నాళ్లు ఈ పటేలా రాజ్యం

**అందోల్, డిసెంబర్ 3 (సిరిన్యూస్) :** గ్రామపంచాయతీ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. ఏ పంచాయతీలో చూసిన కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరి నుండి నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. నామినేషన్ల పరువు ముగిసింది.. పత్రాల పరిశీలన బుధవారం అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని ఆందోల్ మండలం రోళ్ళపాడ్ గ్రామపంచాయతీ పోరులో రూలింగ్ పార్టీ అభ్యర్థులు ఇద్దరూ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఆ ఇద్దరు అభ్యర్థులు కూడా కాంగ్రెస్ పార్టీ నుండి దాఖలు చేయడం వారి శ్రేణుల్లోనే అయమయ్య పరిస్థితి ఏర్పడిందని చెప్పొచ్చు. రెండేళ్ల పాలను కొనసాగించిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నప్పటికీ స్థానిక ఎన్నికల సమర పోరు యుద్ధంలో పల్లె పల్లెను ఓటర్ మహాశయులు, గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకే పట్టం కడతారని నమ్మకం మాకు గట్టిగా ఉందని రోల్లపాడు పంచాయతీ నుండి టిఆర్ఎస్ పార్టీ తరఫున బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పవిత్ర గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో ఇన్నేళ్ల పాటు కొనసాగిన సర్పంచులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని విమర్శలు ఉన్నాయని వారన్నారు. రోళ్ళపాడు ప్రజలే ఎన్నికల్లో మాకు మంచి తీర్పునిస్తారని నమ్మకం మాకు ఉందని ఆమె అన్నారు.ఓటర్ మహాశయుల తీర్పుకు కట్టుబడి ఉంటామని, నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి కోసం కృషి చేస్తానని పిట్ల పవిత్ర గోవర్ధన్ అన్నారు. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇక్కడి స్థానం మహిళకు రిజర్వేషన్ కావడంతో బిఆర్ఎస్ పార్టీ పిట్ల పవిత్ర గోవర్ధన్ పోటీలో ఉందని ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు మమ్మల్ని గుర్తించి మాకు ఓటు వేస్తారనే నమ్మకం గట్టిగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు గ్రామంలో ఎవరి నోటా చూసినా గోవర్ధన్ సతీమణి పవిత్ర వైపు మొగ్గు చూపుతున్నట్లు గ్రామ ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయని చెప్పుకోవచ్చు. మరి 14వ తేదీ రోజు జరిగే ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ పార్టీకే పీఠం దక్కుతుందని గ్రామ ప్రజలు అంటున్న పరిస్థితి నెలకొందని చెప్పుకోవచ్చు..

# సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి

- మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్

**సదాశివపేట. డిసెంబర్ 3. (సిరి న్యూస్)** కార్మిక వర్గ సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలు మెదక్ జిల్లాలో ఈ నెల 7, 8 ,9 తేదీలలో మూడు రోజుల పాటు మెదక్ పట్టణంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు రాష్ట్ర మహాసభ జయప్రదం కోసం స్థానిక సిఐటియు ఆఫీసులో గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాలకవర్గాల అవలంబిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతున్న సిఐటియు సంఘం రాష్ట్ర మహాసభలు మెదక్ జిల్లాలో జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మిక హక్కులు కనుమరు అయ్యే పరిస్థితి ఉంది అన్నారు. కార్పొరేట్ సంస్థల యొక్క ఆదాయం పెంచడానికి కార్మికుల యొక్క శ్రమ శక్తిని కారు చౌకగా అమ్ముకోవడానికి ఈ లేబర్ కోడ్స్ వచ్చాయి అన్నారు. కార్మికుడు పనిచేసే పని గంటలకు లేదని పరిశ్రమంలో పర్మినెంట్ కార్మికుల సమస్య లేకుండా కాంట్రాక్టు క్యాజువల్ కార్మికులతో శ్రమదోపిడి చేసే అవకాశం వచ్చిందన్నారు. స్వాతంత్రం రాకముందు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు అనుకూలంగా తయారు చేయడం దుర్మార్గమన్నారు. ఈ మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర మహాసభల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక ఈ మహాసభలో రూపొందించబోతున్నారు. ఈ మహాసభలకు ఆల్ ఇండియా నాయకత్వం రాష్ట్ర నాయకత్వం మొత్తం పాల్గొంటుందని, ఈ మహాసభల్లో కార్మిక వర్గ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు ఏ నర్సింలు మల్లేష్, శ్రీనివాస్ శ్రీనివాస్. బొబ్బిలి రాజయ్య ఎండి హాజీ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.




## రైతులను మోసం చేస్తున్న

# మధుర వెంచర్ అధికారి

- సుక్కన్న కుంట నుంచి నీళ్లు మధుర వెంచర్ లోకి తరలింపు
- మధుర వెంచర్ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఆత్మ కమిటీ డైరెక్టర్ రొయ్యల శ్రీనివాస్



**అందోల్ డిసెంబర్ 3 (సిరిన్యూస్)** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ లో ఉన్న సుక్కన్న కుంటలో రైతు పంటలకు వెళ్లే నీళ్లు పంటలకు వెళ్ళనీయకుండా తమ సొంత పనుల కోసం జేసీబీ తో గుంతలు కొట్టి మోటర్ల సహాయంతో తమ వెంచర్ లోకి నీరు సరఫరా చేసుకుంటున్నాడు. ఇలా చేసిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టే వ్యవహరిస్తున్నారు. అంటే మధుర వెంచర్ యజమాన్యంతో అధికారులు కుమ్మకైనా రా అని ఆత్మ కమిటీ డైరెక్టర్ రొయ్యల శ్రీను అన్నారు.



# విద్యార్థికి ఉచిత కంటి పరీక్షలు

- పెండ మనీష్ అనే 6వ తరగతి విద్యార్థికి కంటి అద్దాల పంపిణీ
- అంబేద్కర్ యువజన నాయకుడు తాలుక లక్ష్మణ్



**అందోల్ డిసెంబర్ 3(సిరిన్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అందోల్ జిల్లా పరిషత్ పాఠశాల లో పెండ మనీష్ అనే విద్యార్థికీ కంటి పరీక్షలు చేయించి అంబేద్కర్ యువజన నాయకుడు తాలుక లక్ష్మణ్ ఉచిత కంటి అందాల పంపిణీ చేశాడు. 6వ తరగతి చదువుతున్న పెండమనీష్ అనే విద్యార్థికి కంటి చూపు సమస్య ఉండడంతో ఆ విద్యార్థికి చికిత్సలు నిర్వహించి అవసరమైన కంటి అద్దాలను ఉచితంగా తాలుక లక్ష్మణ్ అందజేశాడు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ఎవరికీ ఎలాంటి సమస్యలు ఉన్నా అంబేద్కర్ యువజన సంఘం తరఫున తాము విద్యార్థులకు ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవిదాస్, ఉపాధ్యాయ బృందం ,తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.